క్లుప్తంగా

హెల్ప్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : పట్టణంలో గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నందున పట్టణ ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్. వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. సహాయం కోసం 9032736373 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఈ సౌకర్యం 24 గ ంటలు అందుబాటులో ఉంటుందని పట్టణ ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకవీడు : మండల పరిధిలోని 33 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా ఆయా ఫీడర్‌ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏడీఈ సక్రు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకవీడు, గుడుగుంట్లపాలెం, సింగారం, యల్లాపురం, సజ్జాపురం, బెట్టితండా, నాగిరెడ్డిగూడెం, బొత్తలపాలెం, హనుమయ్యగూడెం గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిపోయిన గుడ్లు పంపిణీ

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్ అంగన్‌వాడీ కేంద్రం- 5లో కుళ్లిపోయిన కోడి గుడ్లను గురువారం పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా కుళ్లిపోయిన గుడ్లను సరఫరా చేస్తున్నారని ఆరోప ణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన అంగన్‌వాడీ సెంటర్లకు కొడిగుడ్లు వచ్చాయని, వాటిలో ఒక ట్రేలో గుడ్లు కుళ్లిపోయి ఉన్నాయని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరోసారి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

కోదాడరూరల్ : మండల పరిధిలోని గుడిబండకు చెందిన గుండు లక్ష్మీబాయి గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సలీం, ఖాజా, శేషు, అంబేద్కర్, సురేష్, బుచ్చయ్య ఉన్నారు.

'ఓజో' చేయూత

గరిడేపల్లి : మండల కేంద్రానికి చెందిన అమరవరపు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం బాధిత కుటుంబా నికి ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆదేశాల మేరకు ఆ ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు మన్నెం వేణుయాదవ్, మైసయ్య, జోష్‌గౌడ్, అనిల్‌కుమార్, సైదులు, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.


వారెంట్లు జారీ చేయొద్దు

హుజూర్‌నగర్ : భారీ వర్షాల నేపథ్యంలో కక్షిదారులు, న్యాయవాదులు 28వ తేదీన కోర్టుకు హాజరుకాకున్న ఎలాంటి ప్రతికూల ఆదేశాలు, నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయవద్దని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సుజన ఉత్తర్వులు జారీ చేసినట్లు హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ధ్యానంతో ఒత్తిడి దూరం

కోదాడఅర్బన్ : ధ్యానం విద్యార్థినులు ఒత్తిడిని అధిగమించవచ్చని బ్రహ్మకుమారి సిస్టర్ శివలీల అన్నారు. గురువారం కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినులకు యూత్ 20 హెల్త్ వెల్ బీయింగ్ అండ్ గేమ్స్ రాజయోగ మెడిటేషన్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ కొత్తపల్లి సురేష్, అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ గాంధీ, ఏఓ కృష్ణారావు, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు సన్మానం



సన్మానిస్తున్న నాగన్న తదితరులు

హుజూర్‌నగర్ : పార్టీలకు అతీతంగా ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు యరగాని నాగన్నగౌడ్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో నూతన ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన బెల్లకొండ నరేష్ దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి సలిగంటి జానయ్య, నాయకులు బంటు సైదులు, బాలుగౌడ్ తదితరులు ఉన్నారు.

ఉప్పొంగిన వాగులు.. నిండుకుండలా చెరువులు



మోతె : కూడలిలో సంగమేశ్వర ఆలయం చుట్టూ చేరిన వరద నీరు



మఠంపల్లి : హనుమంతులగూడెం వద్ద వేములూరు వాగును పరిశీలిస్తున్న అధికారులు



నడిగూడెం : తెల్లబెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి చేరిన వర్షపు నీరు

మోతె : గత వారం రోజులుగా నిర్విరామంగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో చెర్వులు, కుంటలు, వాగులు, కాల్వలు నిండి జలకళను సంతరించుకున్నాయి. కూడలి గ్రామంలో పెద్ద వాగు ప్రవహిస్తుండటంతో సంగమేశ్వర దేవాలయం ఆవరణలోకి వరద నీరు చేరింది. పలు గ్రామాల్లో వందల ఎకరాల్లో వరి, పత్తి పంట నీటిలో మునిగింది. వరద తాకిడికి మోటార్లు, స్టాటర్లు, పైపులు, వృక్షాలు కొట్టుకుపోయాయి. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నీట మునిగాయి. రావిపహాడ్ చెరువు మత్తడి దుకుతోంది. కూడలి పెద్ద వాగులోకి వర్షపు నీర చేరి పరవళ్లు తొక్కుతూ పాలేరు రిజర్వాయర్ లోకి వెళుతోంది. దీంతో పాలేరు రిజర్వార్‌కు చుట్టుపక్కల ఉన్న లోతట్టు గ్రామాలైన కూడలి, రావికుంటతండా, నర్సింహాపురం, తుమ్మగూడెం, నేరడవాయి, ఉర్లుగొండ, అన్నారుగూడెం గ్రామాల్లో పంట పొలాలు వ రద నీటిలో మునిగాయి. దీంతో సుమారుగా నాలు గు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఉర్లుగొండ- నర్సింహాపురంల మధ్య బ్రిడ్జి మునగడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

శిథిలావస్థకు చేరిన ఇళ్ల గుర్తింపు

హుజూర్‌నగర్ : శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఎవరూ ఉండవద్దని తహసీల్దార్ విజయశ్రీ, మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని 14, 15, 16వ వార్డులలో పర్యటించి శిథిలావస్థకు చేరిన 5 ఇళ్లను గుర్తించారు. 14వ వార్డులో శిథిలమైన ఇంట్లో ఒక వృద్ధ మహిళ ఉండటాన్ని గమనించారు. ఆమెను కూతురు ఇంటికి పంపించి కూలడానికి సిద్ధంగా ఉన్న ఇంటి భాగాన్ని కూల్చారు. కార్యక్రమంలో ఎంఈఓ సైదానాయక్, ఆర్ఐ షరీఫ్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పునరావాస కేంద్రాలకు తరలింపు

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని శివాజీనగర్‌లో ఇంజమూరి వెంకటయ్య గృహం శిథిలావస్థకు చేరడంతో వర్షాలు కురుస్తున్నందున ఆ కుటుంబాన్ని గురువారం పునరావాస కేంద్రం (టౌన్ హాల్)కు తరలించారు. అనంతరం వెంకటయ్య కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు ఆర్థిక సాయం అందించారు. వారి వెంట మండల తహసీల్దార్ సరిత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ నాగయ్య, మున్సిపల్ సిబ్బంది సైదయ్య, రాము తదితరులు ఉన్నారు.

మూసీనది వరద ఉధృతి పరిశీలన

పాలకవీడు : వరద ఉధృతి కారణంగా మండలంలోని మూసీనది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శ్రీదేవి సూచించారు. గురువారం ఆమె శూన్యపహాడ్ వద్ద మూసీనది ఉధృతిని పరిశీలించి మాట్లాడారు. మూసీ పరివాహక గ్రామాలైన మూసిఒడ్డుసింగారం, సజ్జాపురం, బెట్టితండా, శూన్యపహాడ్ గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆమె వెంట ప్రత్యేకాధికారి శంకర్, ఎంపీఓ దయాకర్, పీఆర్ ఏఈ ప్రదీప్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు

కోదాడ : పట్టణంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష తెలిపారు. పట్టణ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో వర్షపు నీరు నిలిచి ఇళ్లలోకి వస్తున్న విషయం స్థానికులు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురావడంతో గురువారం జేసీబీ సాయంతో పూడిన గూనలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయించారు. కౌన్సిలర్లు అలవాల అపర్ణ, పెండెం వెంకటేశ్వర్లు, నాయకులు లక్ష్మీనారాయణ, రాజు, వెంకట్, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

మునగాల : మండలంలోని ఈదులవాగుతండాలో బాణోతు నాగరాజు పూరిగుడిసె వర్షానికి కూలింది. దీంతో రెక్కాడితే డొక్కాడని నాగరాజు కుటుంబం వీధిన పడింది. ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు.

పాతకాలపు భవనాలు ఉపయోగించొద్దు

నడిగూడెం : వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని రత్నవరం చెరువు కల్వర్టును పరిశీలించి మాట్లాడారు. పాతకాలం నాటి భవనాలు, పాఠశాలలను ఉపయోగించవద్దని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎస్ఐ ఏడుకొండలు, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ఆర్ఐలు గోపాలకృష్ణ, బాబా, సర్పంచ్ పగడాల పద్మ ఉన్నారు.

పొంగి పొర్లుతున్న వేములూరు వాగు

మఠంపల్లి : మండలంలో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు యాతవాకిళ్ల వద్ద గల వేములూరు రిజర్వాయర్‌లోకి వరద నీరు చేరడంతో పొంగిపొర్లుతూ గురువారం మత్తడిపై అలుగు పారింది. దీంతో ఆయకట్టు పరిధిలోని యాతవాకిళ్ల, హనుమంతులగూడెం, కామంచికుంటతండా, భీల్యానాయక్‌తండా, వరదాపురం, చెన్నాయిపాలెం, మంచ్యాతండా, తదితర గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వరినాట్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

పంచాయతీ కార్యాలయంలోకి వర్షపు నీరు

నడిగూడెం : మండల వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లోకి నీరు చేరుతున్నది. ప్రధానంగా నడిగూడెంలోని చౌదరి చెరువు, సారంగేశ్వరస్వామి చెరువు, రత్నవరం, రామాపురం, చాకిరాల, వల్లాపురం, బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాలలోని చెరువులకు నీరు చేరుతున్నది. దీంతో చెరువులకు గండ్లు పడకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గురువారం తెల్లబెల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలోకి వర్షపు నీరు చేరింది.



హుజూర్‌నగర్‌లో శిథిలావస్థకు చేరిన ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్, కమిషనర్

అప్రమత్తంగా ఉండాలి

మఠంపల్లి : వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సాయాగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో వర్షాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మండలంలోని హనుమంతులగూడెం సమీపంలో వాగు, వంతెనను పరిశీలించారు. ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఏఈ శ్రీకాంత్, ఎస్ఐ బాలకృష్ణ, పీహెచ్‌సీ డాక్టర్ సుధాకర్‌నాయక్, తదితరులు ఉన్నారు.

వరద ఉధృతి తగ్గాలని గంగమ్మకు పూజలు

అనంతగిరి : భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నందున పాలేరు వాగు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సంతోష్ కిరణ్ హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని గోండ్రియాల శివారులో పొంగిపొర్లుతున్న పాలేరు వాగును తహసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బందితో పాటు, పోలీస్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం వరద ఉధృతి తగ్గాలని పసుపు కుంకుమలతో గంగమ్మ తల్లికి పూజలు చేశారు. ఎంపీడీఓ విజయ, సర్పంచ్ నెల్లూరి లీలావతి, కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, గ్రామపెద్దలు ఉన్నారు.



అనంతగిరి : గోండ్రియాలలో పాలేరు వాగు వద్ద గంగమ్మకు పూజలు చేస్తున్న తహసీల్దార్



నడిగూడెం : రత్నవరం చెరువును పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, అధికారులు



పాలకవీడు : శూన్యపహాడ్ వద్ద మూసీనది వరద ఉధృతిని పరిశీలిస్తున్న అధికారులు



కోదాడ : లక్ష్మీపురంలో గూనలు మార్చే పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష

అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం



కోదాడఅర్బన్ : అబ్దుల్ కలాం విగ్రహానికి నివాళులర్పించిన ప్రముఖులు



హుజూర్‌నగర్‌లో అబ్దుల్‌కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడఅర్బన్ : దేశం కోసం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చేసిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం కోదాడలో విజయీభవ, స్వర్ణభారతి ట్రస్టుల ఆధ్వర్యంలో కలాం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీపార్క్‌లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ పియిడిమర్రి సత్యబాబు, విజయీ భవ ట్రస్ట్ అధ్యక్షుడు చారుగండ్ల రాజశేఖర్, స్వర్ణభారతి ట్రస్ట్ అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ షేక్ రహీం, బడుగుల సైదులు, పందిరి సత్యనారాయణ, రఘు, గోపాల్, రామ్మూర్తి, సాయి పాల్గొన్నారు.

మానవతావాది అబ్దుల్ కలాం

హుజూర్‌నగర్ : మహోన్నత మానవతావాది మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అని పలువురు నాయకులు అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో డీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు, నాయకులు పీఎస్ఆర్, నరసింహరావు, ఆర్.శ్రీను, ఎం.రాంబాబు, ఎం.నరేష్, జె.రాంబాబు, ఎం.నరసింహారావు, ఎస్.పవన్, పి.బాలు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు అమ్ముడుపోయిన కాంగ్రెస్ నేతలు

- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్



కేవీకేలో మాట్లాడుతున్న బూర నర్సయ్య గౌడ్

గరిడేపల్లి : ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నేతలంతా కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయారని భువనగిరి మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నేత బూర నర్సయ్యగౌడ్ ఆరోపించారు. గురువారం మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల చేతకాని తనంతో 4 లక్షల ఎకరాలకు నీరందించే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు కష్టపడి ఒక్కరిద్దరిని గెలిపించుకున్నా నియోజకవర్గ అభివృద్ధి అనే డైలాగ్ కొట్టి ఆ నాయకులంతా బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధి కావాలన్నా, రాష్ట్ర భవిష్యత్ బాగుండాలన్నా బీజేపీలోకి రావాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో 23 లక్షల మంది పేదలు ఉంటే లక్ష ఇళ్లు కట్టించి కేవలం 30 వేల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. గడ్డిపల్లి కేవీకేకి దేశంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, 30 ఏళ్ల క్రితమే ఇక్కడ సమీకృత వ్యవసాయాన్ని గంట గోపాల్‌రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. కిషన్‌రెడ్డి నాయకత్వంలో బీజేపీ నాయకులంతా సమష్టిగా పని చేస్తున్నారన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరిశంకర్ గౌడ్, కేవీకే శాస్త్రవేత్త లవకుమార్, ఏడీఏ సంధ్యారాణి, నాయకులు బూర మల్సూర్, నరేష్, బాలా జీ నాయక్ విజయ్, వెంకటేష్, రాజు, శాస్త్రవేత్తలు ఉన్నారు.

గరిడేపల్లి : 14వ విడత ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నగదు బదిలీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని గడ్డిపల్లిలో గల కేవీకేలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని మాట్లాడారు. 14వ విడతలో మోదీ 8.5 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి పంపిణీ చేసినట్లు తెలిపారు.1.25 లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను పీఎం మోదీ జాతికి అంకితం చేశారన్నారు. కేవీకే శాస్త్రవేత్త, ఏడీఏ సంధ్యారాణి, , కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేష్, కిరణ్, ఆదర్శ్, సీహెచ్ నరేష్, టి.మాధురి, శంకర్‌రావు, ఇఫ్‌కో డిస్ట్రిక్ మేనేజర్ వెంకటేష్, బొబ్బా భాగ్యారెడ్డి, అంబల నరేష్, నర్సింగ్ అంజయ్య, వేముల శేఖర్‌రెడ్డి, రాజు, అయోధ్య, కృష్ణ విద్యార్థులు, డీలర్లు ఉన్నారు.

వాగ్దానాల అమలులో ప్రభుత్వాలు విఫలం

హుజూర్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆరోపించారు. గురువారం హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోకుండా ప్రజలను మతం పేరుతో విభజించి హింసకు కారణం అవుతుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 7న కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ధర్నాలో ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లవుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు యల్లావుల రమేష్, కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల ఉమా తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని వీడియో ప్రసంగాన్ని వీక్షించిన నాయకులు

కోదాడఅర్బన్ : దేశ ప్రధాని నరేంద్రమోదీ రాజస్థాన్ సికార్ నుంచి లక్ష 25 వేల ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను దేశానికి అంకితం చేసిన సందర్భంగా గురువారం పట్టణంలోని ఓ ఎరువుల గోదాంలో ప్రధాని ప్రసంగాన్ని వ్యవసాయ అధికారులు, బీజేపీ నాయకులు, రైతులు టీవీలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సాతులూరి హనుమంతరావు, రౌతు కల్యాణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దుగ్గి వెంకటేష్, మునగ నరేష్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

హుజూర్‌నగర్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ సన అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టల్‌లో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పీహెచ్ఎన్ నూర్జహాన్ బేగం, ఇందిరాల రామకృష్ణ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

చిలుకూరు : చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం గురువారం మొక్కుబడిగా జరిగింది. సమావేశానికి సగానికి పైగా సర్పంచ్‌లు, అధికారులు హాజరు కాలేదు. దీంతో గ్రామాల్లో సమస్యలపై చర్చ జరగలేదు. ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కాకపోతే ఎలా అని మండిపడ్డారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పండ్ల తోటల పెంపకానికి ఉపాధి హామీ పథకం ద్వారా 100 శాతం సబ్సిడీ ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, వైస్ ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, ఎంపీడీఓ ఈదయ్య, డిప్యూటీ తహసీల్దార్ కరుణ శ్రీ, పీఆర్ ఏఈ లక్ష్మారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్ : జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ఆర్డీఓ కార్యాలయం నుంచి నియోజకవర్గంలోని తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు, అంగన్‌వాడీ భవనాలు, నివాస గృహాలను, ఓవర్ హెడ్ ట్యాంకులను గుర్తించాలని వాటి వైపు ఎవరూ వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ అధికారులు చెరువులను పరిశీలించాలని, వ్యాధులు ప్రబలకుండా నీటి గుంతలలో ఆయిల్‌బాల్స్ వేయాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆర్డీఓను విలేకరులు శాలువాతో సన్మానించారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

నేరేడుచర్ల : ప్రస్తుతం వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నందున అధికారులు సమన్వయంతో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్లలోని స్త్రీ శక్తి భవనంలో అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మట్టి ఇళ్లల్లో నివసించే వారిని గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. యువత సెల్ఫీల కోసం వెళ్లి ప్రాణాల మీదకు తీసుకోచ్చుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ శంకరయ్య, ఎస్ఐ పచ్చిపాల పరమేష్, ఎంపీఓ విజయకుమారి, ఎంఈఓ ఛత్రునాయక్ అధికారులు ఉన్నారు.

అధికారులు సెలవులు పెట్టొద్దు

మునగాల : ప్రస్తుతం వర్షాలు విపరీతంగా కురుస్తున్నందున మండలంలోని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మండల పంచాయతీ అధికారి ఎస్.భూపాల్‌రెడ్డి కోరారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదలతో మునిగిన లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు సెలవులు పెట్టవద్దన్నారు. సమావేశంలో ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జవహర్, మునగాల సీఐ పీవీ రాఘవులు, మండల అధి కారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వాగులు, కాలువలు దాటొద్దు

మునగాల : తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల ఎస్ఐ పి.లోకేష్‌యాదవ్ సూచించారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు వాగులు, కాలువలను దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. శిథిలావస్థకు చేరిన మిద్దెలు, భవనాల్లో ఉండవద్దని చెప్పారు. ఏదైన అనుకొని ప్రమాదం సంభవిస్తే స్థానిక పోలీసులకు లేదా 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

మూడురోజులు అప్రమత్తంగా ఉండాలి

గరిడేపల్లి : మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ జి.కార్తీక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శిథిలావస్థలో ఉన్న ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ వనజ, పోలీస్, విద్యుత్ ఉన్నారు.

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

కోదాడరూరల్ : వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి దయానంద రాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పట్టణ, మండలంలోని పలు శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవిజయ, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మోతె : వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి తిరపతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అనంతరం కూడలి, ఉర్లుగొండ గ్రామాలను సందర్శించారు. కూడలి బ్రిడ్జి వద్ద నుంచి పాలేరు రిజర్వాయర్‌కి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకటాచారి, తహసీల్దార్ యాదగిరి, ఎంపీఓ హరిసింగ్, సీఐ వీరరాఘవులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అందుబాటులో ఎరువులు

చిలుకూరు : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు గాను రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని నారాయణపురం ప్రాథమిక సహకార సంఘాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులకు క్రాప్ లోన్లు ఇస్తున్నటుల తెలిపారు. అనంతరం సంఘం పరిధిలోని ఎరువుల గోదామును పరిశీలించారు. డీసీసీబీ డైరెక్టర్, సంఘం చైర్మన్ కొండా సైదయ్య, ఆడిటర్ అంబేద్కర్, సీఈఓ సాకి బాబు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలి

చిలుకూరు : మండల కేంద్రంలోని హరిజనవాడలో గజ్జి భిక్షం ఇల్లు కూలిందని, ప్రభుత్వం వారికి నూతన ఇల్లు నిర్మించి ఇవ్వాలని బీఎస్పీ జిల్లా ఈసీ మెంబర్ కందుకూరి ఉపేందర్ కోరారు. గురువారం బీఎస్పీ పార్టీ నాయకులతో కలిసి కూలిన ఇల్లును పరిశీలించి మాట్లాడారు. నాయకులు కందుకూరి వెంకన్న, ముదిగొండ నాగయ్య పాల్గొన్నారు.

ఆర్ఐ పరిశీలన..

హరిజనవాడలో కూలిన భిక్షం ఇంటిని ఆర్ఐ మంజుల పరిశీలించారు. నివేదికను ఉన్నత అధికారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలని వినతి

మునగాల : మండలంలోని ముకుందాపురంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గురువారం సర్పంచ్ భర్త, కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి కోరారు. ఈమేరకు గురువారం హుజుర్‌నగర్‌లోని డీఈ కార్యాలయంలో డీఈ వెంకటకృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం డీఈని సత్కరించారు. కార్యక్రమంలో ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్ఎస్‌రావు, అధ్యాపకుడు ఎస్.రమేష్ పాల్గొన్నారు.

శశిధర్‌రెడ్డి పరామర్శ

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ తమ్మిన బోయిన శ్రీను తండ్రి కన్నయ్య సంతాప సభ గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కె.శశిధర్‌రెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, ఎస్వీ కళాశాల చైర్మన్ సైదేశ్వరరావు, సర్పంచ్, ఎంపీటీసీ, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను గుర్తించాలి

గరిడేపల్లి : పండ్ల తోటల సాగు చేపట్టే రైతులను గుర్తించి ప్రభుత్వం అందించే రాయితీ గురించి వారికి వివరించాలని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున హరితహారం కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఎంపీడీఓ వనజ, ఎంపీఓ మౌలానా, ఏపీఓ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

నడిగూడెం : వర్షాలకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తహసీల్దార్ టి.నాగేశ్వరరావు కోరారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థినులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. మండల కేంద్రంలోని చౌదరి చెరువును పరిశీలించి తహసీల్దారు కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీఓ యం.యర్రయ్య, ఏఓ ఎం.రాజగోపాలరావు, పశువైద్యాధికాలు బి.అఖిల, మాడుపల్లి రవి కుమార్, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ఎస్ఐ ఏడుకొండలు పాల్గొన్నారు.

నృసింహుడి నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి దేవాలయంలో శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని గురువారం అర్చకులు విశేషంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రభాత సేవ, నిత్యఅగ్నిహోత్రి, పంచామృతాభిషేకం నిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి, రాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లకు అష్టోత్తర, సహస్ర కుంకుమార్చనలు గావించారు. కల్యాణ వేడుకలో భాగంగా విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాభందనం, పంచగవ్యప్రాశన, ఋత్విగ్వరణం, మధుపర్కపూజ, మాంగల్యధారణ నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.